గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెం. 148/2007

తీర్పు:

అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్, శ్రీకాళహస్తి ద్వారా సి. సి. నెంబర్ 246/2002 లో 21.01.2004న ఎ.పి. ప్రొహిబిషన్ చట్టం లో 8(ఇ) తో చదువబడే సెక్షన్ 7(ఎ) క్రింద శిక్షార్హమైన నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రిమినల్ అప్పీల్ను చట్టము చేసింది.

ట్రయల్ కోర్టు ద్వారా నమోదు చేయబడిన ప్రాసిక్యూషన్ కేసు ఈ క్రింది విధంగా ఉంది.

నిందితులు ఏ. 1 నుంచి ఏ. 6 వరకు నిమ్మరల్లపల్లి గ్రామానికి చెందినవారు.1999 మే 15వ తేదీ సుమారు సాయంత్రం 5.30 గంటలకు సమాచారం పై పి. డబ్ల్యు. 2 సి. వెంకటరత్నం, పి. డబ్ల్యు. 1, సి. సుబ్బయ్య, ఎల్. డబ్ల్యు. 3 కె. సి. విజయకుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీకాళహస్తి, ఎల్. డబ్ల్యు. 4 ఎస్. లక్ష్మయ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీకాళహస్తి, పి. డబ్ల్యు. 3 వి. వి. రమణ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి , తో పాటుగా పి. డబ్ల్యు. 4 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి, నిమ్మరాళ్ళ పల్లి గ్రామానికి పశ్చిమాన ఒక కిలోమీటర్ దూరంలో చాకలిగుంట వద్ద గల ముళ్ళ పొదలలో దాడి నిర్వహించినారు. ఏ-1 నుండి ఏ -6 లు వారి చేతులతో ఏదో కలుపుతున్నట్లుగా కనుగొన్నారు. ఎక్సైజ్ పోలీసులను చూసి వారు అక్కడి నుంచి పారిపోయారు.కానీ ఎక్సైజ్ పోలీసులు ఎ1 ను మాత్రమే అదుపులోకి తీసుకున్నారు. మరియు మిగిలిన వాళ్ళు పారిపోయినారు.విచారణలో ఏ1 తన యొక్క మరియు ఏ. 2 నుండి ఏ. 6 ల యొక్క చిరునామాను వెల్లడించెను.అప్పుడు శ్రీ కాళహస్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆ స్థలాన్ని తనిఖీ చేయగా ఒక్కొక్కటి 15 లీటర్ల బట్టీకి అనువైన ఎఫ్. జె. వాష్ గల 60 మట్టి కుండలను మరియు 750 ఎం.ఎల్ వాష్ తో నింపిన ఆరు సీసాలు రసాయన అభిప్రాయము

కొరకు సీలు వేయబడినవి. మరియు గుర్తింపు కొరకు అంటించబడినవి.అరెస్టుకు గల కారణాలను తెలియజేసిన తరువాత, పంచనామా కింద ఎ. 1 అరెస్టు చేసి, కేసు నమోదుచేయబడినది మరియు దర్యాప్తుకు సహకరించే (అండర్ కవర్)ఏ 1 ను 23.05.1999 న,సుమారు మధ్యాహ్నం 1 గంటలకు, నిమ్మరాళ్ళపల్లి గ్రామంలో A. 5 మరియు A. 6 లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.పులియ బెట్టిన ఈ నమూనా వాష్ బట్టీకి పనికివచ్చేదని కెమికల్ ఎగ్జామినర్ అభిప్రాయపడ్డారు.అందుచేత, ఆరోపణ పత్రము దాఖలు చేశారు.

ఈ కోర్టు రికార్డులను పరిశీలించి వాదనలను విన్నది.

ప్రాసిక్యూషన్ కేసును నిరూపించడానికి, పి. డబ్ల్యు. 1 నుండి 4 వరకు పరిశీలించబడినవి మరియు ఎక్స్. పి. 1 నుండి పి. 3 లుగా గుర్తించబడినవి.

ప్రాసిక్యూషన్ సహేతుకమైన సందేహాలకు అతీతంగా తన కేసును నిరూపించడంలో విఫలమైనందున ట్రయల్ కోర్టు నిందితుడిని నిర్దోషిగా ప్రకటించింది.మధ్యవర్తిగా వ్యవహరించిన పి. డబ్ల్యు. ఎస్.1 మరియు 2 లు ప్రతికూల సాక్ష్యులుగా మారినరు.అంతేకాకుండా, నేరం జరిగిన ప్రదేశానికి సంబంధించి పి. డబ్ల్యు. 3 మరియు పి. డబ్ల్యు. 4 సాక్ష్యములో వైరుధ్యం ఉంది. నిందితుల దగ్గర నిషేదించదగిన సరకు ఉన్నదని రుజువు చేయుటలో విఫలమైనదనియు మరియు 3 మరియు 4, పోలీసు అధికారుల సాక్ష్యాలను విశ్వసించి, ప్రత్యేకించి మధ్యవర్తులైన పంచానామా తయారుచేసిన పి.డబ్ల్యూ1 మరియు 2,లు ప్రతికూల సాక్షులుగా మారినప్పుడు పిటిషనర్లను దొషులుగా నిర్ధారించలేమని క్రింది కోర్టు అభిప్రాయపడినది.అందువల్ల, ఏ. పి. మద్య నిషేధ చట్టము 8 (ఇ) తో చదువబడు,సెక్షన్ 7 (ఏ) కింద నేరమునకు పిటిషనర్లను నిర్దోషులు గా క్రింది కోర్టు ప్రకటించింది.

అందువల్ల, ఈ కోర్టు అభిప్రాయములో విచారణ కోర్టు యొక్క తీర్పు చట్టప్రకారంగా ఉందని, మరియు ఇది ఎటువంటి వక్రమైన ప్రకటనలతోనూ భాదింపబడుటలేదు, మరియు ట్రయల్ కోర్టు నమోదు చేసిన నిర్దోషిత్వ నిర్ణయములో ఈ కోర్టు జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదు.

ఆ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది. ఈ అప్పీలులో ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి కొట్టివేయబడినది.

రాజా ఎలాంగో న్యాయమూర్తి.

తేదీ : 25.07.2016